# అనగనగా... ఒక కథ

## అత్తమ్మ



''ఇదుగో ఉత్తరం వచ్చింది... మీ అమ్మ దగ్గర నుంచి అను కుంటా..''

''ఏంటట?''

''నేను విప్పలేదూ..చద వలేదూ''

''అమ్మ ఉత్తరం రాస్తే ఎంత ముఖ్యమైన విషయమో...చదివి నాకు ఫోన్ చేసి చెప్పకపో యావా?''

''ఉత్తరంలో మ్యాటర్ మీకు ముఖ్యమైనా నాకు కాదు''

సుందరం చిరాగ్గా భార్య వంక చూసి అమ్మ రాసిన ఉత్తరాన్ని చించి చదివాడు. కవర్‌లో ఒకే ఒక్క కాగితం. అది కూడా ఏదో నోట్‌బుక్‌లో చించి రాసిన ట్లుంది. దస్తూరి కూడా అమ్మదే కానీ..అంత అందంగా లేదు. ఆవిడ అక్షరాలు ముత్యాల కోవలా ఉండేవి. ఏంటీ..రైటింగ్ ఇలా అయిపోయిందీ అను కుంటూ....సంతకం చూశాడు. ప్రేమతో మీ అమ్మ కాదంబరి.

అమ్మే..అమ్మే రాసింది.

ఇదేంటీ..?

రైటింగ్ ఇంతగా మారిపోయింది అను కుంటూ పేజీ మొదటికొచ్చి చదవటం ప్రారంభించాడు.

★ ★ ★

కాదంబరి తను ఎంత పరాయీకరణ చెందిందో గుర్తుకొచ్చి కుమిలిపోతోంది. పసుపు పారాణీ పాదాలతో..అరవై ఏళ్ళ క్రితం..అత్తింట్లో అడుగుపెట్టిన కాదంబరి అత్తగారి ఆరళ్లతో నలిగిందేమో తనే ఇంటికి యజమాని అయ్యాక..అత్తగారిని వదిలించుకొని రాజ్యం చెలాయించింది. తర్వాత్తర్వాత తనకే అత్తగారి హోదా

తనింట్లోనే వాళ్ళు ఉన్నారు అనుకునేది. సాధింపులు, సతాయింపులు మామూలే. తరతరాలుగా..అత్త-కోడలిపనుల్లో తప్పులు వెతికి పట్టుకునే తప్పిదం తనూ చేసింది. ఓ పరిస్థితిలో కొడుకుని కూడా ఉసికొలిపి కోడల్ని కొట్టడానికి ప్రేరేపించింది కూడా. ఫలితంగా కొడుకూ, కోడల్ని వదిలేసి మళ్ళీ తన సొంత ఇంటికి తిరిగొచ్చింది.

వచ్చింది. తను పడ్డ కలతలూ, కష్టాలు కోడలికి కలగజేస్తూ ఇంకా ఇంకా మించి పెత్తనాలు చెలాయిస్తూ...అత్తగారిగా అహాన్ని కాపాడుకుంటూ..అరవై ఏడేళ్ళు గడిపేసింది. ఈమధ్యలో భౌతికంగా భర్తని కోల్పోయింది. మానసికంగా కొడుక్కి దూరమైపోయింది. తన ఒంటరి బ్రతుకు ఎంత విషాదకరమో అనుభవానికొస్తోంది. ఉద్యోగం వచ్చి కొడుకు వేరే ఊరు వెళ్తూ..అమ్మా నువ్వూ మాతో రావా అన్నాడు. కోడలు కూడా రండి అత్తయ్యా..అని బ్రతిమాలే తీసుకెళ్ళింది. భర్త పోయాడు కదా..ఒక్కత్తెని ఎలా బతుకుతాను అన్న అభిప్రాయంతో కొడుకూ, కోడలి వెంట విజయవాడకు వచ్చింది కాదంబరి.

కానీ కొడుకుతో ఆవిడ బతకడం మూణ్ణాళ్ళ ముచ్చటగా గడిచిపోయింది. వాళ్ళింట్లో తను ఉన్నాను అనుకోలేదు. తనింట్లోనే వాళ్ళు ఉన్నారు అనుకునేది. సాధింపులు, సతాయింపులు మామూలే. తరతరాలుగా..అత్త- కోడలి పనుల్లో తప్పులు వెతికి పట్టుకునే తప్పిదం తనూ చేసింది. ఓ పరిస్థితిలో కొడుకుని కూడా ఉసికొలిపి కోడల్ని కొట్టడానికి ప్రేరేపించింది కూడా. ఫలితంగా కొడుకూ, కోడల్ని వదిలేసి మళ్ళీ తన సొంత ఇంటికి తిరిగొచ్చింది.

తాళం తీసి తలుపు తోస్తే ఏముందీ శూన్యం.

తను ఒక్కత్తే..బావురుమంటూ పాతిల్లు ఆహ్వానించింది.

ఎన్నాళ్ళయిందో కొడుక్కి ఉత్తరం రాసి.

యముడు ఎప్పుడో స్లావ్..రా..రమ్మని తొందరపెడుతున్నాడు.

ఒక్కక్షణం..మా అబ్బాయి రానీ..కన్నీళ్ళతో మా కోడలిని కౌగిలించుకోనియ్.. నేను చేసిన తప్పులు ఇక్కడే వదిలించుకోనియ్..అంటూ..అనుకుంటూ ఉత్తరం రాసింది కొడుక్కి.

దస్తూరి బాగా కుదరట్లేదు..ఎలాగో ఉత్తరం పూర్తి చేసి పంపించింది.

★ ★ ★

''ఒరేయ్ నాన్నా..వెళ్ళిపోతున్నాను రా..నిజం. నా పొగరు నాకు ఉంటే..ఈ ఉత్తరం కూడా రాయనురా..ఇప్పుడు పొగరు లేదు. ఎవ్వరిమీద కోపమూ లేదు. నేను ఈ మాట రాస్తే కోడలు పిల్ల కూడా నమ్మదేమో. నిజం చెప్తున్నాను. నువ్వు, కోడలు ఒక్కసారి..చివ్వరిసారి.. ఒరేయ్.. చివ్వరిసారి అంటే మీకు కాదురా నాకు..కనిపించండ్రా..ఆ అమ్మాయికి నా మొహం చూడ్డమంటే ఇష్టం లేదు. నేనంటే అస్పృహ్యం కూడా. అది నేను చేసిన పాపానికి ఫలితమే. తను రానంటుంది. కానీ నేను చనిపోయాక తల దగ్గర దీపం కోడలు పెట్టాలి. తలకొరివి కొడుకు పెట్టాలి. రండిరా..వెంటనే బయలుదేరండి. ఈ పాపాత్మురాలికి ఆత్మశాంతినివ్వండి. ప్రేమతో మీ అమ్మ కాదంబరి''

సుందరం భోరుమని ఏడ్చాడు.

భార్య వచ్చి ఓదార్చింది. చిత్రంగా ఆవిడ ద్వేషమంతా కరిగిపోయింది. కన్నీళ్ళు పొంగుతుండగా ''పదండి.. ఇప్పుడు రైలుంది. అత్తమ్మని చూసొద్దాం'' అంది.

''అత్తలో అమ్మను చూస్తున్నావ్..అత్తమ్మా అన్నావ్..నువ్వెంత మంచిదానివి..''

''ఏవండీ మీలాంటి మంచి మొగుడ్ని నా కోసం కనిచ్చిన మీ అమ్మంటే నాకు అమ్మలాంటిదే కదండి...అమ్మ కోప్పడుతుందీ... అలుగుతుందీ... పోవే అంటుందీ..అయినా అమ్మే కదా!''

సుందరం దుఃఖాన్ని ఓదార్చింది భార్య కన్నీళ్ళు ఒత్తుకుంటూ..



## మాధురి రీఎంట్రీ

**అమెరికా డాక్టర్ 'శ్రీరామ్ నేనే'ని పెళ్లాడి ఆ తర్వాత బిడ్డ తల్లి అయిన మాధురీ దీక్షిత్ కొంత కాలంగా బాలీవుడ్‌కి దూరంగానే వుంది. మళ్లీ ఆమె హిందీ తెరపైకి రాబోతున్నట్టు తాజా వార్తలు చెబుతున్నాయి. త్వరలోనే మాధురి నాయికగా ఓ సినిమా నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు ఇందుకు మాధురి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు చెబుతున్నారు. మాధురి సెకండ్ ఇన్నింగ్స్ ఎలాంటి సక్సెస్ అవుతుందో చూద్దాం!**